# ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా శ్రీనివాస్‌రావు

## నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు దారా రమేష్



**కొత్తగూడెం, జూలై06(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కోశాధికారిగా అశ్వరావుపేట మండలానికి చెందిన సీమకుర్తి తాత శ్రీనివాస్ రావును నియమించారు. ఈ మేరకు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధారా రమేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఆ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్యవైశ్య మహాసభను మరింత పటిష్ఠం చేయుటకు జిల్లా కమిటీల నియామకం చేపట్టామని, దీనిలో భాగంగానే జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కోశాధికారిగా తాత శ్రీనివాస్ రావును నియమించడం జరిగిందని, త్వరలోనే పూర్తి స్థాయి జిల్లా కమిటీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి సీమకుర్తి తాత శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. నాపై ఎంతో నమ్మకంతో



అప్పగించిన బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా తనను నియమించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధారా రమేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయ భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెల చంద్రశేఖర్, అశ్వరావుపేట మండల అధ్యక్షుడు సీమకుర్తి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు లోక్నాథ్ గుప్తా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ధారా నగేష్, డిఎస్ఎస్‌విఎం కెబాబు(దారా శ్రీనివాస్), నరేంద్రుల అను బాబు తదితరులు పాల్గొన్నారు.

# సంగీత ప్రియులను ఆకట్టుకునే 'బంగారు బొమ్మ'

**హైదరాబాద్, జూలై06(కెరటం ప్రతినిధి)**

'బంగారు బొమ్మ' సంగీత ప్రపంచంలో ఒక పెను సంచలనం. ఇండిపెండెంట్ ఆల్బమ్‌లు ఎన్నో వచ్చి ఉండవచ్చు, కానీ ఇందులో ఉన్న విజువల్స్ థ్రిల్లింగ్ గా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. క్రిస్టోలైట్ మీడియా క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణీత్ నేకూరి నిర్మించిన ఈ ఆల్బమ్‌ను ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ నేడు మణికొండ లో రిలీజ్ చేశారు. ఎంసీ హరి, ప్రోజాక్ ఈ ఆల్బమ్‌లో నటించారు, స్క్రిప్ట్ అందించారు. పాదారు కూడా. కంపోజిషన్ వేదం వంశీ. మెస్మరైజింగ్ విజువల్స్, ప్రత్యేకమైన కాన్సెప్ట్‌తో ఇది ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ ఇండిపెండెంట్ ఆల్బమ్‌లను సంగీత ప్రియులు ఆదరిస్తున్నారని చెప్పారు. 'బంగారు బొమ్మ' విజువల్స్, కాన్సెప్ట్ కళ్లు చెదిరేలా, మనస్సుకు హత్తుకునేలా ఉన్నాయన్నారు. ఇది తప్పకుండా సంగీత ప్రియుల హృదయాలను కొల్లగొడుతుందని చెప్పారు. ఈ ఆల్బమ్ గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆల్బమ్ నిర్మాత, డాక్టర్ ప్రణీత్ నేకూరి (అమెరికా) మాట్లాడుతూ ఈ



పాట సంగీత ప్రపంచంలో కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్ట్‌లు చేపట్టనున్నామని తెలిపారు. సంగీత ప్రపంచంలో కొత్త శకానికి ఇది వేదిక కానుందన్నారు. బంగారు బొమ్మ ఆల్బమ్ న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో ఈ వారాంతంలో ప్రదర్శించనున్నామని పేర్కొన్నారు.

డాక్టర్ ప్రణీత్ నేకూరి భారతీయ కళాకారులు అయిన దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, కేజే ఏసుదాస్, గీతా మాధురి, శ్రేయా ఘోషల్, శ్రీరామ చంద్ర, యాజిన్ నజీర్, వేదాల హేమచంద్ర, శిల్ప, నవాబ్ గ్యాంగ్, ఎంసీ హరి, వూటంగ్ క్లాన్, లిల్ రెల్లో, ఎంసీ ఫెర్గ్ తదితరులతో అసోసియేట్ అయ్యారు. లిల్ క్లీన్, బిజ్జీ, రోనీ ఫ్లెక్స్, బోఫ్ తదితర ప్రఖ్యాత యూరోపియన్ కళాకారులతో కూడా భాగమయ్యారు.

సీఈవో ప్రణీత్ నేకూరి గురించి

క్రిస్టోలైట్ అసోసియేట్స్ ఇండియా, క్రిస్టోలైట్ మీడియా క్రియేషన్స్ కు ప్రణీత్ నెకూరి సీఈవో.. ఈయన వైద్యులు, పెట్టుబడిదారుడు, మూవీస్, మ్యూజిక్ నిర్మాత కూడా. మానవతావాది. భారతదేశంలోని హైదరాబాద్ స్వస్థలం. వైద్యం, వినోదం, దాతృత్వంతో ముందుకు సాగుతున్నారు. అంకితభావం, విశ్వాసానికి ప్రతీక ఆయన. స్టాన్‌ఫోర్డ్, హార్వర్డ్, యేల్ అనేక ఇతర యూరోపియన్, యునైటెడ్ స్టేట్స్ సహా చారిత్రక విశ్వవిద్యాలయాల ద్వారా విద్యను అభ్యసించారు. ఆయన బహుభాషా కోవిదుడు. వివిధ భాషలపై తనకున్న జ్ఞానం అపారం. ఆయన తండ్రి ప్రసాద్ నేకూరి ప్రసిద్ధ నిర్మాత. తండ్రి ప్రభావం ఎంతగానో ఉంది. ఆయన మంత్రం 'మీరు గెలుపొందే వరకు మీ కథను ఎవరూ పట్టించుకోరు', కాబట్టి గెలవండి అని చెప్తూ ఉంటారు. మనం ఈ విశ్వంలో ఒక భాగం. దయ, ప్రేమతో జీవించాలన్నది ఆయన తత్వం.